విద్యా - ఉద్యోగ సమాచారం

డిగ్రీలో ఇంటర్న్‌షిప్ తప్పనిసరి: యూజీసీ

హైదరాబాద్, అక్టోబర్ 10 (నమస్తే తెలంగాణ) : డిగ్రీ కోర్సుల్లోని విద్యార్థులకు ఇక నుంచి ఇంటర్న్‌షిప్ తప్పనిసరి. మూడు, నాలుగేండ్ల డిగ్రీ విద్యార్థులు నాలుగో సెమిస్టర్ తర్వాత 60 నుంచి 120 గంటల పాటు పరిశ్రమల్లో ఇంటర్న్‌షిప్‌గా పనిచేయాల్సి ఉంటుంది. ఇక నాలుగేండ్ల డిగ్రీ (రిసెర్చ్) విద్యార్థులైతే ఒక సెమిస్టర్ మొత్తం ఇంటర్న్‌షిప్ చేయాలి. ఇందుకు క్రెడిట్స్ జారీ చేస్తారు. డిగ్రీలో ఇంటర్న్‌షిప్‌పై యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) మంగళవారం కీలక నిర్ణయం తీసుకొన్నది. ఇందుకు సంబంధించిన డ్రాఫ్ట్ మార్గదర్శకాలను విడుదల చేసింది. ఆయా మార్గదర్శకాలపై సూచనలు, సలహాలు ఇవ్వాలని కోరింది. ఇండియా స్కిల్స్ రిపోర్టు ప్రకారం.. 2022లో 88.6శాతం విద్యార్థులు ఇంటర్న్‌షిప్‌ల కోసం వెతుకుతున్నట్టు తేలింది. ఈ నేపథ్యంలో యూజీసీ.. డిగ్రీలో ఇంటర్న్‌షిప్‌ను తప్పనిసరి చేసింది.

మార్గదర్శకాలిలా..

- విద్యార్థులు ఇంటర్న్‌షిప్‌లో భాగంగా ట్రైనింగ్, షార్ట్‌టర్మ్‌రిసెర్చ్ ప్రాజెక్ట్, సెమినార్, ఎంటర్‌ప్రైజ్‌లు, రైతులు, సోషల్ ప్రాజెక్ట్‌లు, అంత్రపెన్యూర్స్ విజయాలను అధ్యయనం చేయాలి. ఇందుకు 2 నుంచి 4 క్రెడిట్లు జారీచేస్తారు.
- స్టార్టప్‌లు, సంబంధిత సంస్థలతో ఎంవోయూ కుదుర్చుకోవాలి. కొంతమంది విద్యార్థి బృందానికి ఇంటర్న్‌షిప్ సూపర్‌వైజర్, మెంటార్లు మార్గదర్శనం చేస్తారు.

ఓపెన్ స్కూల్ హాల్‌టికెట్లు విడుదల

హైదరాబాద్, అక్టోబర్ 10 (నమస్తే తెలంగాణ) : తెలంగాణ ఓపెన్ స్కూల్ పరీక్షల హాల్‌టికెట్లు విడుదలయ్యాయి. పదోతరగతి, ఇంటర్ పరీక్షలు రాసే అభ్యర్థుల హాల్‌టికెట్లను వెబ్‌సైట్‌లో పొందుపరిచింది. ఈ నెల 16 నుంచి 26 వరకు ఉదయం 9 గంటల నుంచి ఒంటి గంట వరకు పదో తరగతి, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఇంటర్మీడియట్ విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తారు.

31 వరకు ఖాదీ మహోత్సవ్

హైదరాబాద్, అక్టోబర్ 10 (నమస్తే తెలంగాణ) : గాంధీ జయంతి వేడుకల సందర్భంగా ఉన్నత విద్యాసంస్థల్లో ఈ నెల 31 వరకు ఖాదీ మహోత్సవ్‌ను నిర్వహించాలని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ తెలిపింది. ఇందులోభాగంగా క్విజ్, వ్యాసరచన, స్లోగన్ పోటీలు, ఖాదీయాత్రలు, సేల్స్ క్యాంపేయిన్ నిర్వహించాలని సూచించింది.

ఈహెచ్‌సీటీ ఏర్పాటుపై టీజీఎల్‌ఏ హర్షం

హైదరాబాద్, అక్టోబర్ 10 (నమస్తే తెలంగాణ) : ఉద్యోగులు, పెన్షనర్ల వైద్యం కోసం ప్రభుత్వం ఎంప్లాయీస్ హెల్త్‌కేర్ ట్రస్ట్ (ఈహెచ్‌సీటీ)ను ఏర్పాటు చేయడం పట్ల తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ (టీజీఎల్‌ఏ) హర్షం వ్యక్తం చేసింది. దీనివల్ల ఉద్యోగులు, పెన్షన్ల కుటుంబ సభ్యులకు ప్రయోజనం కలుగుతుందని టీజీఎల్‌ఏ రాష్ట్ర అధ్యక్షుడు కనకచంద్రం, ఉపాధ్యక్షుడు కడారి శ్రీనివాస్ తెలిపారు. ఎంప్లాయ్ ఫ్రెండ్లీ ప్రభుత్వమని మరోసారి నిరూపితమైందని పేర్కొన్నారు. ఈ మేరకు సీఎం కేసీఆర్‌కు, మంత్రి హరీశ్‌రావుకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఆయుష్ పీజీ ప్రవేశాలకు దరఖాస్తులు

వరంగల్, అక్టోబర్ 10 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలోని ఆయుష్ పీజీ వైద్య సీట్ల భర్తీకి బుధవారం నుంచి 17 సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని కాళోజీ హెల్త్ వర్సిటీ తెలిపింది. ఏఐఏపీజీఈటీ-2023లో అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నది. వివరాలకు తమ అధికారిక వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించింది.

బాలికలకు సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణ

- ఈ నెల నుంచి డిసెంబర్ వరకు సర్కారీ బడుల్లో నిర్వహణ
- సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్స్‌పై విద్యార్థినులకు అవగాహన
- రూ. 6.09 కోట్లు విడుదల చేసిన పాఠశాల విద్యాశాఖ

అమలు ఇలా..

సెకండరీ స్కూళ్లు 3,566	సీనియర్ సెకండరీ స్కూళ్లు 500
మొత్తం స్కూళ్లు 4,066	శిక్షణాకాలం అక్టోబర్, నవంబర్, డిసెంబర్
ఒక్కో స్కూల్‌కు వెచ్చించే మొత్తం రూ. 15,000	మొత్తం బడ్జెట్ రూ. 6.09 కోట్లు

హైదరాబాద్, అక్టోబర్ 10 (నమస్తే తెలంగాణ) : సర్కారీ బడుల్లో చదువుతున్న బాలికల భద్రతకు పాఠశాల విద్యాశాఖ చర్యలు చేపట్టింది. బాలికల్లో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు, ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొనేందుకు సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్స్‌ను నేర్పించేందుకు సిద్ధమైంది. ఇందుకు రాష్ట్రవ్యాప్తంగా 4,066 బడులను ఎంపికచేసింది. మూడు నెలల పాటు ఇవ్వనున్న ఈ శిక్షణ ఈ నెల నుంచే ప్రారంభంకానున్నది. ఇందుకు రూ. 6.09 కోట్ల నిధులను కూడా విద్యాశాఖ మంజూరు చేసింది. శిక్షణలో భాగంగా ఆపదలో తమను తాము రక్షించుకొనేందుకు బాలికలకు ఆత్మరక్షణ టెక్నిక్స్ నేర్పిస్తారు. కుంగ్ ఫూ, కరాటే, జూడో లాంటి మార్షల్ ఆర్ట్స్‌తోపాటు, పౌష్టికాహారం, వ్యక్తిగత పరిశుభ్రత తదితర అంశాలపై బాలికలకు ప్రత్యేక అవగాహన కల్పిస్తారు. జిల్లా క్రీడల అభివృద్ధి సంస్థ సహకారాన్ని తీసుకొని.. అర్హతలున్న మహిళా ట్రైనర్లనే శిక్షకులుగా నియమిస్తారు.

మార్గదర్శకాలు..

- వారంలో మూడు రోజుల పాటు సెల్ఫ్ డిఫెన్స్ తరగతులుంటాయి.
- ట్రైనర్లకు నెలకు రూ. 5వేల చొప్పున పారితోషికం అందజేస్తారు.
- శిక్షకుల ఎంపికలో మహిళాట్రైనర్లకే ప్రాధాన్యం ఉంటుంది. మహిళా ట్రైనర్లు లేని పక్షంలో పురుషులను ఎంపికచేస్తారు.
- సెల్ఫ్‌డిఫెన్స్ శిక్షణ పాఠశాల సమయాల్లోనే ఉంటుంది. హెచ్ఎంలు సమయసారిణి తయారుచేసుకోవాలి.
- శిక్షణను పీఈటీలు/పీడీలు పర్యవేక్షిస్తారు.

జిల్లాల వారీగా స్కూళ్ల వివరాలు

జిల్లా	శిక్షణనిచ్చే స్కూళ్ల సంఖ్య
రంగారెడ్డి	248
నిజామాబాద్	218
సంగారెడ్డి	216
కామారెడ్డి	187
నల్లగొండ	184
ఖమ్మం	160
హైదరాబాద్	165

వనపర్తి నియోజకవర్గ అభివృద్ధిపై రూపొందించిన డాక్యుమెంటరీని బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి వీక్షిస్తున్న వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి

వనపర్తిని మాడల్ జిల్లా చేయడమే లక్ష్యం

- బీఆర్ఎస్ కార్యకర్తల సమ్మేళనంలో మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

పెబ్బేరు/ఖిల్లాఘణపురం, అక్టోబర్ 10: దేశంలోనే మాడల్ జిల్లాగా వనపర్తిని తీర్చిదిద్దడమే తన లక్ష్యమని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం పాతపల్లి సమీపంలోని చింతల కుంట ఆంజనేయస్వామి ఆలయంలో కుటుంబసభ్యులతో కలిసి మంత్రి పూజలు చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించాలని అర్చకులు వేదమంత్రాతో ఆశీర్వదించారు. వనపర్తి నియోజకవర్గ అభివృద్ధిపై రూపొందించిన డాక్యుమెంటరీని కార్యకర్తల మధ్య కూర్చొని మంత్రి వీక్షించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. వనపర్తి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు మహాయజ్ఞంలా జరిగాయని తెలిపారు. ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేస్తే.. రానున్న ఎన్నికల్లో విజయం సులభమవుతుందని చెప్పారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు 70 వేల సభ్యత్వాలు ఉన్నాయని, ప్రతి ఇంటికీ ఏదో రూపంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాయని పేర్కొన్నారు. అలాగే ఖిల్లాఘణపురం మండలం గట్టుకాడిపల్లి వేంకటేశ్వర స్వామి ఆలయంలో మంత్రి నిరంజన్‌రెడ్డి పూజలు చేశారు.

ఎవరెవరికి ఎంతెంత పంపారు?

- విదేశీ డ్రగ్ పెడ్లర్స్‌కు డబ్బు లెందుకు పంపారు?
- నైజీరియన్లతో మీకెప్పటి నుంచి స్నేహం ఉన్నది
- నవదీప్‌పై పది గంటలపాటు ఈడీ ప్రశ్నల వర్షం

హైదరాబాద్, అక్టోబర్ 10 (నమస్తే తెలంగాణ): సినీ నటుడు నవదీప్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు పది గంటలపాటు ప్రశ్నల వర్షం కురిపించినట్టు తెలుస్తున్నది. ప్రధానంగా మనీల్యాండరింగ్ పైనే దృష్టి సారించిన అధికారులు.. తన అకౌంట్ల నుంచి ఎవరెవరికి ఎంత డబ్బు పంపారు? అనే అంశంపైనే ఎక్కువ ప్రశ్నలు అడిగినట్టు విశ్వసనీయ సమాచారం. 2017 టాలీవుడ్ డ్రగ్స్ కేసు, ఇటీవల పట్టుబడిన మాదాపూర్ డ్రగ్స్ కేసులో మంగళవారం ఈడీ అధికారుల ఎదుట నవదీప్ విచారణకు హాజరయ్యాడు. ఉదయం 11 గంటలకు హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయానికి చేరుకున్న నవదీప్‌ను రాత్రి 8 గంటల వరకు ప్రశ్నించారు. నవదీప్ నుంచి బ్యాంకు ఖాతాల స్టేట్‌మెంట్లు తీసుకున్న అధికారులు.. అతను జరిపిన లావాదేవీలపై ఎక్కువ ఫోకస్ చేసినట్టు తెలిసింది. గతంలో నవదీప్ నిర్వహించిన పబ్ వివరాలు, దాని ద్వారా జరిపిన లావాదేవీలపై కూడా ఈడీ అధికారులు ప్రశ్నలు సంధించారు. అతని ప్రొడక్షన్‌హౌస్, దాని బ్యాంకు ఖాతాలపై విచారించినట్టు తెలిసింది. ఈ విచారణలో నవదీప్ అకౌంట్ నుంచి కొందరు నైజీరియన్ల అకౌంట్‌కు డబ్బులు ట్రాన్స్‌ఫర్ అయినట్టు అధికారులు గుర్తించారు. నైజీరియన్లతో నవదీప్ ఎప్పటి నుంచి స్నేహం చేస్తున్నారనే విషయాలపై కూడా ప్రశ్నించినట్టు తెలిసింది. విదేశీ డ్రగ్ పెడ్లర్స్‌తో నవదీప్‌కు ఉన్న సంబంధాలపై కూడా ప్రశ్నలు అడిగినట్టు సమాచారం. సినీ ఇండస్ట్రీలో ఎవరెవరు డ్రగ్స్ తీసుకుంటున్నారనే అంశాన్ని పదే పదే ప్రస్తావించినట్టు తెలిసింది. ఈ విషయంపై నవదీప్ నోరుమెదపలేని సమాచారం. ఇదే విషయంలో మరోమారు విచారణకు పిలిస్తే హాజరుకావాలని, అందుబాటులో ఉండాలని ఈడీ అధికారులు ఆదేశించినట్టు తెలిసింది.

రూ.468 కోట్ల డ్రగ్స్ ధ్వంసం

హైదరాబాద్ సిటీబ్యూరో, అక్టోబర్ 10 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ కస్టమ్స్ అండ్ డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) సీజ్ చేసిన రూ.468.02 కోట్ల విలువైన డ్రగ్స్, రూ.40 లక్షల విలువైన విదేశీ సిగరెట్లను మంగళవారం ధ్వంసం చేశారు. నైజీరియా, టాంజినియా, సౌతాఫ్రికా తదితర దేశాల నుంచి డ్రగ్ స్మగ్లింగ్ చేస్తూ శంషాబాద్‌లోని రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో కస్టమ్స్ అధికారులకు గతంలో పలువురు చిక్కారు. స్మగ్లర్ల నుంచి 216.69 కిలోల డ్రగ్‌ను అధికారులు సీజ్ చేశారు. ఇందులో హెరాయిన్ (27.91), మెఫెడ్రోన్ (136.28), గంజా (52.5) ఉన్నాయి. వీటి విలువ మార్కెట్‌లో రూ.468.02 కోట్లు ఉంటుందని అదనపు కమిషనర్ డాక్టర్ డీ గాంధీ తెలిపారు. డ్రగ్ తోపాటు విదేశీ సిగరెట్లను దుండిగల్‌లోని హైదరాబాద్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్రాజెక్ట్‌లో ధ్వంసం చేసినట్టు అధికారులు తెలిపారు.

నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి 'నమస్తే నవనాథపురం'లో భాగంగా మంగళవారం మాక్లూర్ మండలం కల్లెడ గ్రామంలో ప్రజా ఆశీర్వాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల వద్దకు వెళ్లి ఆప్యాయంగా పలుకరించారు. బీడీలు చుడుతున్న ఓ మహిళ వద్ద కూర్చొని తానూ బీడీలు చుట్టి అందరినీ ఉత్సాహపరిచారు. -మాక్లూర్

బాబు పిటిషన్‌పై విచారణ 13కు వాయిదా

హైదరాబాద్, అక్టోబర్ 10 (నమస్తేతెలంగాణ): స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై విచారణను సుప్రీంకోర్టు శుక్రవారానికి వాయిదా వేసింది. క్వాష్ పిటిషన్‌పై వరుసగా రెండో రోజు ఉభయ పక్షాలు తమ వాదనలు వినిపించాయి. మంగళవారం కూడా సుదీర్ఘంగా విచారణ జరిగింది. చంద్రబాబుకు 17ఏ వర్తిస్తుందని ఆయన తరపు న్యాయవాది హరీశ్ సాల్వే వాదించారు. ఈ కేసు రాజకీయ కక్ష సాధింపు చర్యేనని పేర్కొన్నారు. సెక్షన్ 17ఏ నేరస్థులకు రక్షణ కవచంగా మారకూడదని సీఐడీ తరపు న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదించారు. వాదనలకు సమయం సరిపోకపోవడంతో కేసు విచారణను ధర్మాసనం శుక్రవారానికి వాయిదా వేసింది.

అరుంధతీరాయ్ విచారణకు ఎల్జీ అనుమతి

న్యూఢిల్లీ, అక్టోబర్ 10: ప్రముఖ రచయిత్రి అరుంధతీ రాయ్, కశ్మీర్ మాజీ ప్రొఫెసర్ షేక్ షౌకత్ హుస్సేన్‌లను విచారించడానికి ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సెనా అనుమతినిచ్చారు. 2010లో ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో వీళ్లు రెచ్చగొట్టేలా ప్రసంగించారంటూ కేసు నమోదైంది. అయితే ఈ కేసులో విచారించడానికి ఎల్జీ అనుమతి తప్పనిసరి. ఈ నేపథ్యంలోనే ఎల్జీ అనుమతిచ్చారని రాజ్‌భవన్ వర్గాలు వెల్లడించాయి.

కాకతీయ విశ్వవిద్యాలయం
వరంగల్-506 009
సంక్షిప్త ఇ-టెండరు

E-Procurement Notice No. 338/PSePROC/KU/2023, తేది: 09-10-2023
కాకతీయ విశ్వవిద్యాలయం కొరకు నమోదిత ఏజెన్సీల నుండి సెక్యూరిటీ సర్వీసెస్ ప్రొక్యూర్‌మెంట్ కొరకు తెలంగాణ ఇ-పోర్టల్‌పై ఒక ఇ-టెండరు పోస్ట్ చేయబడినది. **వివరి తేది: 17-10-2023న సా. 5.00 గం.** తదుపరి వివరాల కొరకు **www.tender.telangana.gov.in** దర్శించండి.

సం/- కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ & వైర్మన్
ఇ-ప్రొక్యూర్‌మెంట్ కమిటీ, కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్, తెలంగాణ.
DIPR RO.No. 8106-PP/CL/ADVT/1/2023-24, Dt: 10-10-2023

మరిన్ని వార్తలు ntnews.com లో చూడగలరు

తెలంగాణా ప్రభుత్వము
నీటి పారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ

పర్యవేక్షక ఇంజనీర్, నీటి పారుదల సర్కిల్, మాల్ గ్రామం, చింతపల్లి మండలం, నల్గొండ జిల్లా గారు టెండర్ నోటీసు నెం.07 యస్.ఇ/2023-24/తేది: 07-10-2023 ద్వారా పనిపేరు. 1) **పని పేరు:** 03 చెక్ డ్యామ్‌ల నిర్మాణం. ఎ) నల్గొండ జిల్లా చింతపల్లి మండలం వింజమూర్ గ్రామము వింజమూర్ వాగుపై చెక్ డ్యాం నిర్మించడం. బి) నల్గొండ జిల్లా దేవరకొండ మండలం దేవరకొండ గ్రామము ఉప్పు వాగుపై చెక్ డ్యాం నిర్మించడం. సి) నల్గొండ జిల్లా దేవరకొండ మండలం శేరిపల్లి గ్రామము ఎర్రబొడు వంపుపై చెక్ డ్యాం నిర్మించడం. **అంచనా విలువ:** రూ. 697.46 లక్షలు. టెండర్లు ఆహ్వానించుచున్నారు. 2) **పని పేరు:** 02 చెక్ డ్యామ్‌ల నిర్మాణం. ఎ) నల్గొండ జిల్లా దేవరకొండ మండలం మైనంపల్లి గ్రామము మైనంపల్లివాగు (లింగమయ్య స్వామి గుడి దగ్గర)పై చెక్ డ్యాం నిర్మించడం. బి) నల్గొండ జిల్లా దేవరకొండ మండలం శాకాపల్లి గ్రామము మర్రి చెట్టు తండా దగ్గర చెక్ డ్యాం నిర్మించడం. **అంచనా విలువ:** రూ. 791.25 లక్షలు. టెండర్లు ఆహ్వానించుచున్నారు. పై పనులకు టెండర్ డాక్యుమెంట్లు లభ్యమగు కాలము **09-10-2023 మధ్యాహ్నం 2.00 గంటల నుండి 23-10-2023 సాయంత్రం 5.00 గంటల** వరకు. **టెండర్లు విలువ అధికారి పేరు, చిరునామా:** కె. వేంకటేశ్వర రావు, పర్యవేక్షక ఇంజనీర్, నీటి పారుదల సర్కిల్, మాల్, చింతపల్లి (మం), నల్గొండ జిల్లా-508245. మిగతా వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫాం **www.telanganatenders.gov.in** వెబ్‌సైట్ చూడగలరు.

సం/- పర్యవేక్షక ఇంజనీర్, నీటి పారుదల సర్కిల్, మాల్ చింతపల్లి (మం), నల్గొండ జిల్లా-508245
DIPR RO.No. 34-09-PP/CL/ADVT/1/2023-24, Dt: 10-10-2023

SALAR JUNG MUSEUM, HYDERABAD
e-Publishing Notice

Tenders are in invited under e-publishing platform for the following works.
S. No (1). Supply of manpower for Annual Maintenance Contract for Operation & Maintenance of AC Plants and related Electrical Works in Salar Jung Museum, Hyderabad from 01 Dec 2023 to 30 Nov 2024.
S. No(2). Supply of manpower for Annual Maintenance Contract for Operation & Maintenance of one 320 KVA and two 500 KVA D.G Sets in Salar Jung Museum, Hyderabad from 01 Dec 2023 to 30 Nov 2024.
Tenderers can download the tender schedules from procurement site i.e www.eprocure.gov.in/CPPP. Submission of tenders ullline at Salar Jung Museum, Hyderabad.

Bid publish date :10.10.2023, 10.00 AM
Bid Submission closing date :26.10.2023, 3.00 PM
Bid opening Date :26.10.2023, 3.30 PM
Further details can be seen at www.eprocure.gov.in/cppp.
1) Tender IDS 2023_SJM_730013_1
2) 2023_SJM_730018_1 respectively
Sd/-
DIRECTOR

రైల్వే మంత్రిత్వ శాఖ
(దక్షిణ మధ్య రైల్వే)
ప్రకటన
PUB/1138

సికింద్రాబాద్, 20 జూన్, 2023
S.O. 2738 (E)- రైల్వేల (సవరణ) చట్టం, 2008లోని సెక్షన్ 2లో క్లాజ్ (37A) ద్వారా సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ కేంద్ర ప్రభుత్వం అధికారిక గెజిట్‌లో ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి వర్తింపుతో ప్రజా ప్రయోజనం కొరకు జాతీయ మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయుట కొరకు కర్నూలు మరియు నంద్యాల జిల్లాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మరియు నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, మేడ్చల్-మల్కాజ్‌గిరి, మహబూబ్‌నగర్, వనపర్తి, జోగులాంబ గద్వాల్ జిల్లాలలో తెలంగాణ రాష్ట్రంలో, నాందేడ్ జిల్లాలో మహారాష్ట్ర రాష్ట్రంలో భూసేకరణ కొరకు స్పెషల్ రైల్వే ప్రాజెక్ట్‌గా ముద్గేడ్ మరియు డోన్ (417.88km) మధ్య డబ్లింగ్‌ను ఇందుమూలంగా ప్రకటిస్తోంది.
[F. No. W.Con.182/SRP-06/MUE-DHNE/23-24/247/37A]
H.K. భగోరియా, చీఫ్ ఇంజినీర్/Con-V
A1568

రాకెట్ల వర్షం

- దాడులు, ప్రతిదాడులతో దద్దరిల్లుతున్న ఇజ్రాయెల్, గాజా
- హమాస్ మిలిటెంట్ల స్థావరాలపై విరుచుకుపడ్డ ఇజ్రాయెల్ సేనలు
- గాజాస్ట్రిప్‌లో 1500 మంది హమాస్ మిలిటెంట్లు హతమైనట్టు సైన్యం వెల్లడి
- లెబనాన్, గాజా నుంచి ఇజ్రాయెల్‌పైకి హమాస్ రాకెట్ దాడులు

జెరూసలేం, అక్టోబర్ 10: ఇజ్రాయెల్, హమాస్ మధ్య యుద్ధం తీవ్ర స్థాయిలో కొనసాగుతున్నది. తమ భూభాగంలోకి చొరబడిన హమాస్ బలగాలను ఇజ్రాయెల్ సైన్యం మట్టుపెట్టే పనిలో పడింది. ఇప్పటి వరకు దాదాపు 1,500 మంది హమాస్ మిలిటెంట్లను హతమార్చినట్టు ఇజ్రాయెల్ మంగళవారం వెల్లడించింది. తమ భూభాగంలోని వివిధ ప్రాంతాల్లో వారి మృతదేహాలను గుర్తించామని పేర్కొన్నది. సరిహద్దుల్లోని తమ భూభాగాన్ని తిరిగి నియంత్రణలోకి తీసుకొన్నామని తెలిపింది. మరోవైపు, గాజా వైపు నుంచి సరిహద్దులవైపు ఎవరొచ్చినా కాల్చివేయాలని తమ బలగాలకు ఇజ్రాయెల్ ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. మంగళవారంతో యుద్ధం నాలుగో రోజుకు చేరుకొన్నది. దాడులు, ప్రతిదాడులతో గాజా, దక్షిణ ఇజ్రాయెల్‌లోని ప్రాంతాలు దద్దరిల్లుతున్నాయి. బాంబులు, తుపాకీల మోతతో సాధారణ ప్రజలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని బతుకుతున్నారు. రెండు వైపులా మరణించిన వారి సంఖ్య 1600 దాటింది. ఇజ్రాయెల్‌లో హమాస్ సృష్టించిన మారణహోమంలో మరణాల సంఖ్య 1000 దాటింది. గాజా, వెస్టుబ్యాంకులపై ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో 770 మంది మరణించారని పాలస్తీనా అధికారులు వెల్లడించారు.

హాని తలపెడితే సహించం

తమ భూభాగాల్లోకి చొరబడిన హమాస్ మిలిటెంట్లు దాదాపు 150 మంది సైనికులు, సాధారణ పౌరులను బందీలుగా తీసుకెళ్లినట్టు ఇజ్రాయెల్ వెల్లడించింది. ఈ నేపథ్యంలో వారికి ఏమైనా హాని తలపెడితే సహించేది లేదని ఇజ్రాయెల్ విదేశాంగ శాఖ మంత్రి హెచ్చరించారు.

దాడుల్లో హమాస్ ఆర్థిక మంత్రి హతం

డ్రోన్ దాడుల్లో హమాస్ ఆర్థిక మంత్రి జావద్ అబు షమలను చంపేశామని ఇజ్రాయెల్ ఎయిర్ ఫోర్స్ మంగవారం వెల్లడించింది. సోమవారం రాత్రి చేపట్టిన ఈ వాయు దాడుల్లో హమాస్ గ్రూపు పొలిట్‌బ్యూరో సీనియర్ నేత జకారియా అబూ మోయమ్మర్ కూడా చనిపోయాడని ఇజ్రాయెల్ సైన్యం పేర్కొన్నది.

మోదీకి నెతన్యాహూ ఫోన్

యుద్ధం నేపథ్యంలో భారత ప్రధాని మోదీకి ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ మంగళవారం ఫోన్ చేశారు. తమ దేశంలోని ప్రస్తుత పరిస్థితిపై వివరించినట్టు మోదీ ఎక్స్ పోస్టులో వెల్లడించారు. ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో భారత ప్రజలు ఇజ్రాయెల్‌కు సంఘీభావంగా ఉంటారని తెలిపారు. మరోవైపు యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో ఇజ్రాయెల్ ప్రతిపక్షాలతో కూడిన ఐక్య ప్రభుత్వం(వార్ టైమ్ ఎమర్జెన్సీ యూనిటీ గవర్నమెంట్) దిశగా సాగుతున్నది.

చిక్కుకొన్న జమ్ముకశ్మీర్ కుటుంబం

గాజాలో జమ్ముకశ్మీర్‌కు చెందిన ఓ భారతీయు కుటుంబం చిక్కుకుపోయింది. తమను వెంటనే హమాస్ పాలిత ప్రాంతం నుంచి తరలించాలని భారత అధికారులను వారు మంగళవారం అభ్యర్థించారు.

గ్రామంలో వంద మృతదేహాలు

> గాజాలోని హమాస్ స్థావరాలపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు కొనసాగుతున్నాయి. దాడులు, ప్రతిదాడుల ప్రభావానికి ఇప్పటికే రెండు వైపుల ప్రభావిత పట్టణాల నుంచి వేలాది మంది ఇతర ప్రాంతాలకు వెళ్లిపోతున్నారు. సోమమవారం ఇజ్రాయెల్‌లోని ఒక్క బీరీ గ్రామంలోనే వంద మృతదేహాలను గుర్తించడం కలకలం రేపింది. ఆ గ్రామ జనాభానే వెయ్యి ఉండగా.. వారిలో 100 మందిని హమాస్ మిలిటెంట్లు చంపేశారని ఇజ్రాయెల్ వర్గాలు చెబుతున్నాయి.

గాజాపై ఇజ్రాయెల్ దాడి దృశ్యం

దశాబ్దాల పాటు గుర్తుంచుకొనేలా చేస్తాం

హమాస్ మిలిటెంట్లకు ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ గట్టి హెచ్చరికలు చేశారు. తమ దేశం యుద్ధం ప్రారంభించలేదని, అయితే ఈ యుద్ధాన్ని తామే ముగిస్తామని మంగళవారం పేర్కొన్నారు. ఇది తాము కోరుకోని, క్రూరమైన మార్గంలో బలవంతంగా వచ్చిన యుద్ధం అని అన్నారు. ఇజ్రాయెల్‌పై దాడి చేసి చారిత్రక తప్పిందం చేశామనేలా హమాస్ గ్రూపునకు తగిన విధంగా బుద్ధి చెబుతామని హెచ్చరించారు. హమాస్‌తోపాటు ఇతర ఇజ్రాయెల్ శత్రు దేశాల దశాబ్దాల పాటు గుర్తుంచుకొనేలా చేస్తామని పేర్కొన్నారు.

పసిపిల్లలపై హమాస్ అమానుషం

ఇజ్రాయెల్‌లో హమాస్ మిలిటెంట్లు నరమేధం సృష్టిస్తున్నారు. పసిపిల్లలపై కూడా వారు కనికరం చూపించడం లేదు. కెఫర్ అజా కిబుట్జ్‌లో 40 మంది చిన్నారుల మృతదేహాలను గుర్తించినట్టు ఇజ్రాయెల్ అధికారులు తెలిపారు.వాటిలో కొన్నింటికి తలలు లేవని పేర్కొన్నారు. కాగా హమాస్ దాడుల వెనుక తమ ప్రమేయం లేదని ఇరాన్ తెలిపింది. ఈ మేరకు ఇరాన్ సుప్రీం లీడర్ అయాతుల్లా అలీ ఖమేనీ వెల్లడించారు.

లెబనాన్ నుంచి ఇజ్రాయెల్‌పై దాడులు

> ఇజ్రాయెల్‌లోని యాష్‌కెలన్ నగరంపై హమాస్ మిలిటెంట్లు రాకెట్లతో విరుచుకుపడ్డారు. అయితే ప్రాణనష్టంపై వివరాలు తెలియరాలేదు. మరోవైపు లెబనాన్ నుంచి ఇజ్రాయెల్‌పైకి రాకెట్లు దూసుకువచ్చాయి. వీటికి ఇజ్రాయెల్ సైన్యం దీటుగా బదులిస్తున్నది.

ఇజ్రాయెల్ రాకెట్ల దాడికి నామరూపాలు లేకుండా పోయిన గాజాలోని ఓ ప్రాంతం

భారత్‌పై 'హమాస్' తరహా దాడి

- ఖలిస్థాన్ ఉగ్రవాది గురుపత్వంత్‌సింగ్ బెదిరింపు

న్యూఢిల్లీ : భారత్‌పై 'హమాస్' తరహా దాడి చేపడతామంటూ ఖలిస్థాన్ ఉగ్రవాది, సిక్స్ ఫర్ జస్టిస్ (ఎస్ఎఫ్‌జే) చీఫ్ గురుపత్వంత్ సింగ్ పన్నున్ బెదిరింపులకు దిగాడు. 'పంజాబ్‌పై భారత్ ఆక్రమణకు పాల్పడితే, తగిన విధంగా స్పందిస్తాం. హమాస్ తరహా దాడికి పాల్పడతాం' అంటూ ఆన్‌లైన్‌లో ఓ వీడియోను విడుదల చేశాడు. 'పాలస్తీనా-ఇజ్రాయెల్ సంక్షోభం నుంచి ప్రధాని మోదీ నేర్చుకోవాలి. పాలస్తీనా స్పందించినట్టుగా పంజాబ్ ప